# సంపాదకీయం

## ప్రతిపక్షమా.. నిన్ను నీవు చదువుకో!

నడుస్తున్న చరిత్రలో ఎన్నికల ప్రకరణం ఒకటి ముగిసింది. భారత ప్రజాస్వామిక ప్రతిపక్షానికి ఒక పరీక్షా ఘట్టం ప్రారంభమయింది. అవును, ప్రతిపక్షం ఆత్మశోధన చేసుకోవల్సిన సమయమిది. కఠోర సత్యాలను ఎదుర్కోవల్సిన సందర్భమిది. ప్రశ్నలు, నిస్సంశయంగా కఠిన ప్రశ్నలు, మనస్తాపం కలిగించే ప్రశ్నలు వేసుకోవల్సిన అగత్యమిది.

రెండు సంవత్సరాల క్రితం లోక్‌సభ ఎన్నికలలో ప్రజల తీర్పు ఆశ్చర్యకరంగా ప్రతిపక్షానికి ఒక అవకాశాన్ని సమకూర్చింది. అయితే తదాది ఆ అవకాశం అంతకంతకూ కృశించిపోతోంది. ఇప్పుడు పూర్తిగా లేకుండా పోయింది. జాతీయ ఆధిపత్యం, సంపూర్ణ అధికారం అనే తన దీర్ఘకాలిక లక్ష్యసాధనలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రముఖ మైలురాయిని దాటింది. పశ్చిమ బెంగాల్‌ను బీజేపీ చరిత్రాత్మకంగా గెలుచుకోవడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అది బీజేపీకి ఒక గొప్ప ముందడుగు, సందేహం లేదు. అయితే వర్తమాన భారతదేశ ఎన్నికల సమగ్రతకు (ఇంకా ఏమైనా మిగిలివుంటే) అదొక తిరుగులేని తిరోగతి కూడా. ఈ చివరి రెండు మాటలలోని నామవాచకాన్ని మనసును స్థిమితం చేసుకుని అంగీకరిద్దాం; దానికి ముందున్న విశేషణం శాశ్వత నిజం కాబోదని ఆశిద్దాం, కాకుండా ఉండేందుకు సంకల్పిద్దాం.కేరళ, తమిళనాడు ఎన్నికల ఫలితాలు ఆ కఠోర సత్యం నుంచి మన దృష్టిని మళ్లించలేవు. కేరళలో జరిగిందేమిటి? పదేళ్ల క్రితం వరకూ ప్రతి ఐదేళ్లకొకసారి ఓటర్లు ప్రత్యామ్నాయ పార్టీని ఎన్నుకుంటూ ఉండేవారు. అలా కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ లేదా సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రతి ఐదేళ్లకొకసారి ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వస్తుండేవి. ఏ ఒక్క కూటమీ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చేది కాదు. 2021లో ఎల్‌డీఎఫ్ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది. 2026లో ఆ అరుదైన ఆనవాయితీకి భంగం కలిగింది. ఈసారి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చింది. అంటే కేరళ రాష్ట్ర విశిష్ట రాజకీయ సంప్రదాయం --ప్రతిసారీ ప్రత్యామ్నాయ పార్టీని ఎన్నుకోవడం-- పునరుద్ధరణ అయింది. ఇది శుభ పరిణామమే. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల అసంతృప్తి ఈ ఎన్నికల తీర్పులో పూర్తిగా ప్రతిబింబించింది.తమిళనాడులో విజయ్ టీవీకే మహావిజయం ఆశ్చర్యకరం. వర్తమాన భారతదేశంలో నిజమైన అద్భుత రాజకీయ పరిణామమది. అయితే మరొక రాష్ట్రంలో సుసాధ్యంకాని సఫల నమూనా అది. డీఎంకే సర్వాధిపత్యం తమిళులకు వెగటు కలిగించింది. ప్రత్యామ్నాయానికి ఆరాటపడ్డారు. చీలికలతో కునారిల్లి, మళ్లీ సుసంఘటితమైన అన్నాడీఎంకే తాము కోరుకునే ప్రత్యామ్నాయ పాలననందించలేదని తమిళులు భావించారు. పైగా, తమిళనాడు రాజకీయ సంస్కృతికి విరుద్ధంగా వ్యవహరించే బీజేపీతో అన్నాడీఎంకే అంటకాగడాన్ని తమిళులు సుతరామూ అంగీకరించలేకపోయారు. ద్రావిడ భావజాలాన్ని గౌరవిస్తూ డీఎంకే రాజకీయ నమూనాకు భిన్నంగా ఉండే పార్టీని తమిళ ఓటర్లు కోరుకున్నారు. ఎమ్‌జీఆర్ స్ఫూర్తితో ఆయన బాటలో నడయాడుతూ ప్రజారంగంలోకి వచ్చిన తమ ఆరాధ్య నటుడు విజయ్ పార్టీకి పట్టంకట్టి తమిళ ప్రజలు కొత్త చరిత్రకు నాంది పలికారు. డీఎంకే తన 'రాజకీయ ప్రత్యర్థి' అని, బీజేపీ 'భావజాల విరోధి' అని స్పష్టం చేస్తూ తాను సదా పెరియార్, కామరాజ్, అంబేడ్కర్ ఆదర్శాల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తానని విజయ్ ప్రకటించడం తమిళ ప్రజలను బాగా ఆకట్టుకున్నది. తమిళ రాజకీయాల స్వతస్సిద్ధ సంప్రదాయాలకు సరికొత్త విశిష్ట ప్రతీకగా భాసిల్లిన విజయ్‌కు అధికారం అప్పగించేందుకు తమిళులకు అభ్యంతరం లేకపోయింది. పర్యవసానమే తమిళనాట పెనుమార్పు.

అసోంలో బీజేపీకి లబ్ధి సమకూరేలా నియోజకవర్గాల సరిహద్దులను ఎన్నికల సంఘం మార్చివేసింది. ఆ నియోజకవర్గాల పునర్విభజన మత ప్రాతిపదికన జరిగిందన్నది ఒక చేదు సత్యం. భారతదేశ ఎన్నికల చరిత్రలో మున్నెన్నడూ సంభవించని పరిణామమది. ఆ కారణంగానే ఎవరూ ఓటు వేయకముందే పది సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. సరే, ముఖ్యమంత్రి హిమంతశర్మ వాగర్ఝరిలో మతవిద్వేషం కాక మరేముంటుంది? 'మియాన్' సామాజికవర్గానికి వ్యతిరేకంగా ఆయన పేలిన అవాకులు చెవాకులను ఎన్నికల సంఘమేకాదు, సర్వోన్నత న్యాయస్థానమూ మౌనంగా వింటూ ఉండిపోయింది. మరి ప్రతిపక్షం ఏమి చేసింది? ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. పాలక పక్షంపై పోరాడేందుకు రాజకీయ సంకల్పం చూపిందా? లేదు. ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాటిపై ఆయనను నిలదీసిందా? లేదు కదా. గాయకుడు జుబిన్ గర్గ్ మరణం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక భావోద్వేగ అంశమయింది. ప్రతిపక్షం ప్రతిస్పందన ఏమిటి? సత్యశోధన చేసి ఆ గాయకుడి అభిమానులకు ఊరట కల్పించిందా? సరి సరి. పాలక పక్షాన్ని ఎదుర్కోవడంలో అసోం ప్రతిపక్షం వ్యవహరించిన వైనం ఎన్నికల్లో ఓడిపోవడం ఎలా అనే విషయానికి ఒక ప్రశస్త పాఠ్యపుస్తకం సుమా!బెంగాల్‌లో ప్రతిపక్షం అసోం విపక్షం వలే బలహీనంగా లేదు. బీజేపీకి బలమైన సవాల్ విసరలేదని మమతా బెనర్జీని ఎవరూ ఆక్షేపించలేరు. ఆమెకు ఒక స్పష్టమైన వ్యూహం ఉన్నది; దానిని పటిష్ఠంగా అమలుపరచగల సామర్థ్యమూ ఉన్నది; ఎదురులేకుండా దూసుకొస్తోన్న బీజేపీని నిలువరించగల తృణమూల్ కాంగ్రెస్ రూపేణా సంస్థాగత శక్తియుక్తులూ ఉన్నాయి. నిజమే, బెంగాల్‌లో ప్రతిపక్షాలు సమైక్యంగా లేవు. అయితే ఈ ప్రతికూల పరిస్థితి మమతకు అనుకూలతగా పరిణమించింది. వామపక్షాలు వేర్వేరుగా పోటీ చేశాయి. ఇక కాంగ్రెస్‌తో మమత పార్టీకి వాటిల్లిన నష్టం స్వల్పమైనదే.వాస్తవాలను అవును.. కఠోర వాస్తవాలను సూటిగా, నిశితంగా చూద్దాం. డొంక తిరుగుడుగా కాకుండా నిక్కచ్చిగా చెప్పుకుందాం. 'ప్రభుత్వ వ్యతిరేకత' అనేది గణనీయంగా లేనిపక్షంలో మమతకు, ఆమె పార్టీకి అటువంటి పరాజయాలు సంభవించి ఉండేవేనా? మమత పాలన తీరుతెన్నులపై ఓటర్లలో అవధులు మీరిన అసంతృప్తి ఉన్నది, గూడుకట్టుకున్న ఆందోళనగా వారి మనోభావాలు ఉన్నాయి. ప్రజల అంతరంగాన్ని మమత అర్థం చేసుకోలేదా? గ్రహించారు కానీ, అది తనకు వ్యతిరేకంగా తుపాను సదృశంగా చెలరేగి ఉగ్రతాండవం చేయగలదని ఊహించలేకపోయారు. రాజకీయాలలో తప్పుడు అంచనాలు జారుడుమెట్లే సుమా! పెల్లుబికిన ప్రజాగ్రహం మమతకు వ్యతిరేకంగా కాకపోవచ్చు. నిజమే. అయితే, మమతను ఆమె పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌ను విడివిడిగా చూడడం సబబేనా? అధికార ప్రాభవంతో ఆ పార్టీ స్థానిక నాయకుల వ్యవహరణ వైనాలే మమతకు నష్టదాయకమయ్యాయి. పైగా పాలనా నాణ్యత ప్రశస్తంగా లేకపోవడాన్ని ప్రజలు ఎంతకాలం క్షమిస్తారు? మమత పరిపాలన కంటే అధ్వాన పాలన ఉన్న కొన్ని ఇతర రాష్ట్రాలలో ప్రజలు తమ ప్రభుత్వాలను ఇంతగా శిక్షించలేదు. బెంగాల్ కథ వేరు. మమతపై కానవచ్చిన జనాగ్రహాన్ని బీజేపీ, ఆ పార్టీ విధేయ మీడియా చక్కగా వినియోగించుకున్నాయి. ఆమె పాలనలోని గోరంత లొసుగులనూ కొండంతలు చేశాయి; తృణమూల్ కాంగ్రెస్‌పై రాజకీయ మెరుపుదాడులు చేశాయి. చెప్పవచ్చినదేమిటంటే ప్రతిపక్షమూ తన సొంత పాలనా చరిత్రపై నిజాయితీగా ఆత్మపరీక్ష చేసుకోవాలి. ఇది కేవలం పశ్చిమ బెంగాల్‌లో మాత్రమే కాదు, పంజాబ్, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లోని ప్రతిపక్ష ప్రభుత్వాలు తమ పాలన ప్రజాశ్రేయస్సుకు దోహదం చేస్తుందో లేదో ఒక్కసారి నిష్పాక్షికంగా అవలోకన చేసుకోవాలి. జాతీయ స్థాయిలో బీజేపీ మహాశక్తితో తలపడేందుకు కొత్త ప్రణాళికలు రూపొందించుకునే లోగానే ఈ ఆత్మశోధన జరిగితీరాలి.పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు సంబంధించిన ఒక బాధాకర, ఆందోళనకర సత్యాన్ని మనం అంగీకరించాలి. బెంగాల్ ఎన్నికల ఫలితం ప్రజాసంకల్పానికి ఒక సహజ ప్రతిబింబం కాదు. ఆ రాష్ట్రంలో బీజేపీ విజయం కేంద్ర ప్రభుత్వ, ఎన్నికల సంఘం విశేష ప్రమేయంతో ముందుగా నిర్ణయించిన ఫలితం అని నిష్కర్షగా చెప్పక తప్పదు. ఎందుకని? రాజ్యాంగ సంస్థ ఎన్నికల సంఘం తన విధ్యుక్త ధర్మ నిర్వహణలో తటస్థంగా వ్యవహరించలేదు. నిష్పాక్షికత కొరవడడంతో ఎన్నికల సమగ్రత కళంకితమయింది. 2024 లోక్‌సభ ఎన్నికలలో వాటిల్లిన పరాజయాలతో బీజేపీ బెంగాల్‌లో ఒక అవ్యవస్థకులోనైంది. తృణమూల్ కాంగ్రెస్‌తో తలపడే పరిస్థితి బీజేపీకి లేకపోయింది. అయితే కేంద్ర ప్రభుత్వమూ, సానుకూల మీడియా బెంగాల్ బీజేపీకి అండగా నిలబడ్డాయి. మమత ప్రభుత్వానికి నిధుల కొరత ఏర్పడేలా కేంద్రం చేయవలసినవన్నీ చేసింది.

## మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి

మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను ఇవాళ ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్పెషల్ సీఎస్ దాన కిషోర్, సెర్ప్ సీపీఓ దివ్య దేవరాజన్, బ్యాంకర్లు, స్త్రీ నిధి డిప్యూటీ ఎండీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాల రుణాల వడ్డీల కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు పేదరికం నుంచి బయట పడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణం అవుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని ఆమె స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గమైన చర్య: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఆఫీసు ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కళ్ల ముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీ టీమ్‌గా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఇలాంటి చర్యలకు ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతో శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు.

భాజపా శ్రేణుల దాడిని మాజీ మంత్రి హరీశ్‌రావు(ఝుతీఅంష్ట్ర ఝుశీ) ఖండించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆక్షేపించారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హరీశ్ రావు హెచ్చరించారు.

## వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రోద్బలంతో భూకబ్జా యత్నం.. తెదేపా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి

తమపై దాడి చేశారని కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మొరపెట్టుకున్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొని.. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలతో పాటు పలువురు పింఛన్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు. ఉద్యోగాల కోసం పలువురు, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు అందించాలని మరికొంత మంది అభ్యర్థనలు అందించారు.

## తమిళనాట అదే సందిగ్ధత..

మొదటిపేజీ తరువాయి

తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రెస్‌నోట్ విడుదల చేసింది. "ఇవాళ గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు" అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ (ఎఱయిఝఎ) ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో నిన్న గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు (మెజార్టీ మార్క్) సమకూరిన అనంతరం రావాలని సూచించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

**విజయ్‌కు అనుమతి ఇవ్వాలి..**

ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే (ఎఱఎంబ్త్రుశ్రీఖఱ జష్ట్రఱతీబ్త్రుఅస్త్రుశ్రీ ఖఙ్ఎష్ట్రఱ) గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తంచేసింది.


**సీఎం కాన్వాయ్ వద్దు: విజయ్**

ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు. ప్రమాణస్వీకారానికి ముందే ఆ ఏర్పాటు తనకు వద్దని విజయ్ చెప్పినట్లు టీవీకే వెల్లడించింది. తమిళనాడులో టీవీకే నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొనడంతో ఆయన కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గురువారం పార్టీ నుంచి వచ్చిన స్పందనను పోలీసు అధికారులు కూడా ధ్రువీకరించారు.

తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం ప్రొటోకాల్ ప్రకారం అందించిన సీఎం కాన్వాయ్ వాహనాలను విజయ్ తిరిగి ఇచ్చేశారని, తాము ఉపసంహరించుకోలేదని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. అలాగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. మే 4న ఫలితాల తర్వాత నాలుగు కాన్వాయ్ వాహనాలను పోలీసు శాఖ అందించింది. అలాగే ఆయన ఇంటి వద్ద కూడా భద్రతను పెంచింది. కాగా.. గవర్నర్ వద్దకు వెళ్లేటప్పుడు విజయ్ ప్రభుత్వ వాహనాన్ని వినియోగించలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

గోధుమ ధరల పతనం

## పిండి ధరలు మాత్రం పైపైకి



గోధమ ధరల పతనం రైతులను ఆందోళన కలిగిస్తోంది. మద్దతు ధరలు ఉన్నా, ఉత్పత్తి పెరిగిన కారణంగా ధరలు పడిపోతున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో గోధులమలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓ వ్యాపారి సమాధానమిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయ

## వారానికో కొత్త కంపెనీ.. రోజుకో శంకుస్థాపన: చంద్రబాబు

అమరావతి: ప్రజా సమస్యలను వంద శాతం పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలన్నారు. సచివాలయంలో ఏడో విడత కలెక్టర్ల సదస్సులో అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అందరం సమష్టిగా పని చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. సరిగా పరిపాలించకపోతే ప్రజలు ఆమోదించే అవకాశం లేదని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైందన్నారు."ప్రజా సంతృప్తే నాకు కొలమానం. ప్రస్తుతం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారి మళ్లించింది. దీంతో కేంద్రం నిధులు ఇవ్వడం ఆపేసింది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. అభివృద్ధి లేకుంటే సంపద లేదు.. సంపద లేకుంటే సంక్షేమం లేదు.రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకొచ్చాం. గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది. దేశంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. వారానికో కంపెనీ తీసుకొస్తున్నాం. రోజుకో శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు"అని చంద్రబాబు అన్నారు.

## పాక్ నోరు మూయించి.. ప్రపంచానికి మన తలుపులు తెరచి..

మొదటిపేజీ తరువాయి

పహల్గాం ఊచకోతకు ప్రతీకారంగా ముష్కర మూకలపై ఆ రాత్రి ప్రతిధ్వనించింది ఆయుధాలు మాత్రమే కాదు... ప్రస్ఫుటించింది గతంలో కననీ, విననీ నయా రణనీతి. ఉలిక్కిపడింది ఉగ్రమూకలే కాదు... ఉక్కిరిబిక్కిరైంది పొరుగుదేశం దుర్నీతి.మన దౌత్యశక్తి పాక్ నోట మాట పెగలకుండా చేసింది. అంతేనా... ఈ రణం మన ఆయుధశక్తిని ప్రపంచానికి చాటి... వ్యాపారవ్యాప్తికీ కారణమైంది.... మొత్తంగా 88 గంటల ఈ ఆపరేషన్ భారతావని నొసటన విజయ సిందూరాన్ని దిద్ది నేటికి ఏడాది!'2025, మే 6 అర్ధరాత్రి దాటాక.'.. శత్రుదేశానికి వెన్నులో వణుకు తెప్పించిన తేదీ, సమయం ఇది. యావత్ భారతావని సగర్వంతో ఉప్పొంగిన రోజు ఇది. ఈ రోజునే పాకిస్థాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో విరుచుకుపడింది. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు, వారి తండాలను క్షిపణులతో తుదముట్టించింది. ఈ దాడితో భారత సైనిక సామర్థ్యం ఏంటో ప్రపంచానికి చాటిచెప్పడం మాత్రమే కాదు.. దేశ భద్రత విషయంలో మన నియమాలను పునర్ నిర్వచించుకున్నామని, పరిమితులు, హద్దులు మార్చుకున్నామని శత్రువుకు గట్టి సందేశమిచ్చినట్లయింది..!

**గురిచూసి గుండెను కొట్టి...**

2025 ఏప్రిల్ 22న పహల్గాంలోని పర్యాటక ప్రాంతంపై విరుచుకుపడిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకోవడంతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. వారికి బుద్ధిచెప్పాలని తీర్మానించుకున్న భారత్- మే 6వ తేదీ అర్ధరాత్రి దాటాక అదను చూసి దాయాదిపై నిప్పులు కురిపించింది. ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపింది. జైషే మహ్మద్, లష్కరే తయ్యిబాకు చెందిన కీలక స్థావరాలను మట్టికరిపించింది. యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదసర్ అహ్మద్ సహా దాదాపు 100 మంది తీవ్రవాదులు హతమయ్యారు. భారత్ ప్రయోగించిన ఆయుధాలు పాకిస్థాన్, పీఓకే లోపలికి చొచ్చుకెళ్లి.. దాదాపు 9 తీవ్రవాద తయారీ కేంద్రాలను, వాటి మౌలిక సదుపాయాలను ధ్వంసంచేశాయి. లాంచ్ ప్యాడ్లను నేలమట్టం చేశాయి. సియాల్‌కోట్ నుంచి బహావల్‌పుర్ దాకా ఎక్కడా గురితప్పకుండా అనుకున్న లక్ష్యాల్ని ఛేదించాయి. నూర్‌ఖాన్ బేస్, సర్గోధా ఎయిర్‌బేస్‌లాంటి పాకిస్థాన్ కీలక సైనిక కేంద్రాలు ధ్వంసమయ్యాయి. సింగిల్ ఆపరేషన్‌లో 11 పాకిస్థానీ ఎయిర్‌బేస్‌లను భారత్ ధ్వంసంచేసింది. కేవలం 23 నిముషాల వ్యవధిలోనే భారత్ తన మిషన్‌ను పూర్తిచేసింది. ఊహించని ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్ ఉలిక్కిపడింది. ఆ తర్వాత ప్రతిదాడులకు పాల్పడింది. వాటిని మన సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. మొత్తంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై పోరాటం విషయంలో భారత్ తమ హద్దులను పునర్‌నిర్వచించుకున్నట్లయ్యింది. చివరకు పాకిస్థాన్ దిగివచ్చి యుద్ధ విరమణకు బతిమాలుకుంది. దీంతో మే 10 సాయంత్రం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో 'ఆపరేషన్ సిందూర్' ఆగింది.

**అవకాశాలకు 'ఆకాశ్'మే హద్దు...**

సంక్షోభాలు కొన్నిసార్లు సరికొత్త అవకాశాలను ముందుంచుతాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన డ్రోన్లు, ఏఐ ఆధారిత రక్షణ వ్యవస్థలు అద్భుతంగా పనిచేశాయి. మన గగనతల రక్షణ వ్యవస్థలు పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణుల్ని సమర్థంగా అడ్డుకున్నాయి. మన దేశీయ క్షిపణులు, ఆయుధాల పనితీరు యావత్ ప్రపంచాన్నీ ఆకర్షించింది. ముఖ్యంగా ఆకాశ్, బ్రహ్మోస్ క్షిపణులు అద్భుతంగా పనిచేశాయి. దీంతో ప్రపంచంలోని పలు దేశాలు మన ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. పెద్దఎత్తున ఒప్పందాలు చేసుకుంటున్నాయి. మొత్తంగా ఆపరేషన్ సిందూర్ మన ఆయుధ ఎగుమతి వ్యాపారానికీ పెద్ద ఊపునిచ్చింది.

## తిరుమల ప్రసాదం కల్తీ వ్యవహారం..

మొదటిపేజీ తరువాయి

కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా డీజీపీ, మెంబర్ కన్వీనర్‌గా న్యాయశాఖ కార్యదర్శిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏకసభ్య కమిటీ నివేదికలోని నిర్ణయాలు, సిఫార్సులను అమలు చేయగలిగే అంశాలను త్రిసభ్య కమిటీ పరిశీలించనుంది. న్యాయపరమైన చర్యలను సూచించడంతోపాటు నిర్దిష్ట కాలపరిమితికి ప్రాధాన్యం ఇచ్చి అమలు ప్రణాళికను రూపొందించనుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలును ప్రభావవంతంగా చేయడానికి సరైన పరిశీలనా కార్యాచరణను కమిటీ సూచించనుంది. వారం రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ను తప్పించిన తెదేపా అధిష్ఠానం

మొదటిపేజీ తరువాయి

అక్కడ పార్టీ వ్యవహారాల కోసం వీలైనంత త్వరగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ కసరత్తు ప్రారంభించింది.

పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా సహకరిస్తా: వర్మ

తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా పూర్తిగా సహకరిస్తానని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల కోసం వీలైనంత త్వరగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్న అధిష్టానం నిర్ణయంపై వర్మ స్పందించారు. "రకరకాల సమీకరణలతో మార్పులు జరుగుతుంటాయి. ఫైనల్‌గా పార్టీ బాగుండాలనేదే చూడాలి. మంత్రి నారా లోకేశ్‌తో మాట్లాడిన తర్వాతే పిఠాపురం తెదేపాలో నూతన కమిటీ ఏర్పాటు నిర్ణయం జరిగింది. పార్టీలో నాయకులే ఇక్కడ నిర్వహణ చూస్తారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి నేను పూర్తిగా సహకరిస్తా" అని వర్మ తెలిపారు.

# ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా ఖబర్దార్ బిజెపి గుండాల్లారా

**– బిజెపి దాడులు ఖండించిన దీ=ూ చందుర్తి మండల శాఖ**
**– దీటీం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో**

మేకార్తి దినపత్రిక, మే 08 చందుర్తి మండల రిపోర్టర్.

బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగి ప్రాణాలు తీస్తారా అని చందుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మరాటి మల్లిక్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మీద నిప్పులు చెరిగారు. నిన్న కరీంనగర్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ తో పాటు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బిజెపి కార్యకర్తలు చేసిన దాడిని చందుర్తి మండల దీ=ూ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో కలిసి చందుర్తి మండల కేంద్రంలోని వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మల్లిక్ తో పాటు మాజీ ఏఎంసి చైర్మన్ డప్పుల అశోక్ మాట్లాడుతూ బాధ్యతమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తన అనుచర గుండాలను దీ=ూ పార్టీ నాయకులపై దాడులకు ప్రోత్సహించడం ప్రజాస్వామ్యంలో అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇది ముమ్మాటికి కౌశిక్ రెడ్డి, పావని గౌడ్ ల పై జరిగిన హత్యాయత్నంగా ఆరోపించారు. కరీంనగర్ ఎంపీగా రెండు పర్యాయాలు గెలిచి ప్రస్తుతం కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ కరీంనగర్ జిల్లాకు పైసా పనిచేసింది లేదని, పైగా ప్రశ్నిస్తే ప్రత్యర్థులపై దాడులకు దిగే నీచ సంస్కృతిని ప్రోత్సహిస్తున్నాడని మండిపడ్డారు. దీ=ూ పార్టీ అధికారంలో ఉన్న గత పదేళ్లలో ప్రత్యర్థి పార్టీలపై ఎన్నడూ దాడికి దిగిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటం నుంచి తెలంగాణ సమాజాన్ని దృష్టి మళ్లించేందుకు ఆర్ఎస్ బ్రదర్స్ రేవంత్ రెడ్డి బండి సంజయ్ కలిసి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే ఈ



దాడులని మండిపడ్డారు. నిన్న బిజెపి గుండాలు చేసిన దాడిని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ఉద్యోగులు, యువత, యావత్ తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో దాడులకు స్థానం లేదని బిజెపి శ్రేణులు గుర్తుంచుకోవాలని హితువు పలికారు. దాడికి పాల్పడ్డ బిజెపి గుండాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచులు కొక్కుల నరేష్, కపిల శంకర్, సహనాజ్ సమీర్, పోతరాజు భారతి నగేష్, మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య నాయకులు ఏనుగుల శ్రీనివాస్, ఏకే రావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలకమైన పాత్ర పొన్నం ప్రభాకర్ ది..

బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..



మేకార్తి,హైదరాబాద్ మే 08: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పొన్నం ప్రభాకర్ క్రియాశీలకమైన పాత్ర పోషించారని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కొనియాడారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కుందారం గణేష్ చారి కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్లమెంటు సభ్యుడు, రాష్ట్ర మంత్రిగా పొన్న ప్రభాకర్ ఎదిగారని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా బడుగు బలహీన వర్గాల ప్రజలందరి కొరకు ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో తాటికొండ విక్రమ్ గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, అనంతజు బ్రహ్మచారి, తాటికొండ శ్రీనివాస్ చారి, ఎల్లంకి వెంకటేష్, భాస్కర్, నరేష్, జాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా .....బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ధర్నా

వేములవాడ మే 08,మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడి యత్నాన్ని నిరసిస్తూ... వేములవాడ పట్టణ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో... భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో, స్థానిక తెలంగాణ చౌకులో పార్టీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించాయి. ?ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో... కౌశిక్ రెడ్డిని చంపే ప్రయత్నం చేయడం దారుణమని ఆరోపించారు.కాంగ్రెస్ పాలనలో



శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులకే రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కరీంనగర్ పట్టణంలో గన్‌లతో దొంగతనాలు జరుగుతున్నా,కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టించుకోవడం లేదని, పైగా రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ చౌక్ నుండి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో అభివృద్ధిపై చర్చలు జరగాలి తప్ప, భౌతిక దాడులు కాదని వారు హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి వాహనం, కార్యాలయంపై జరిగిన దాడికి బాధ్యులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి చందు, మారం కుమార్, వాసాల శ్రీనివాస్, కందుల క్రాంతి కుమార్, గన్నమనేని రామారావు పాల్గొన్నారు. వీరితో పాటు కొండ కనుకయ్య, నీలం శేఖర్, నీరటి మల్లేశం, అంజద్ పాషా, లైసెట్టి మల్లేశం, గుడిసె సదానందం, రేగుల రాజేశం, ఉల్లెందుల హనుమంతు, సుంకపాక రాజు, నిమ్మశెట్టి రాజు, గోసుకుల నరసయ్య, పబ్బ మహేష్, సంజీవ్, మంత సందీప్, మామిండ్ల కనకయ్య, రాధాకిషన్ రావు, పెద్ది రాజు, సయ్యద్ ఉమర్, రఫిక్, అసద్, షాహిద్, నల్ల సతీష్ రెడ్డి, మెండే రాజు, మణి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ సభ్యుడు ఫిర్ మొహమ్మద్‌కు అభినందనల వెల్లువ

**– మదీనా, మొయిన్ మస్జిద్ కమిటీల ఆధ్వర్యంలో ఘన సత్కారం**

వేములవాడ, మే 8, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన ఫిర్ మొహమ్మద్‌కు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. శుక్రవారం మదీనా, మొయిన్ మస్జిద్ కమిటీల ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మస్జిద్ సదర్ బషీర్ భాయ్ మాట్లాడుతూ ఫిర్ మొహమ్మద్ ఎన్నిక మైనారిటీలకు గర్వకారణమని, ఆయన నాయకత్వంలో ముస్లిం మైనారిటీల సమస్యలు కొలిక్కి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఫిర్ మొహమ్మద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ల సహకారంతో వార్డుల అభివృద్ధికి, మత సామరస్యానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఫిర్ మొహమ్మద్‌కు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముస్త్యాలలో మాజీ సర్పంచ్ బూతు బాగోతం..!

**– సోషల్ మీడియాలో రెచ్చిపోయిన బీఆర్ఎస్ నేత.**
**– గ్రామస్థులపై అసభ్య పోస్టులు..**
**"ఇదేనా ప్రజా నాయకుడి సంస్కారం?"**

మేకార్తి దినపత్రిక మే 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ముస్త్యాల గ్రామంలో రాజకీయ వేడి ఒక్కసారిగా భగ్గుమంది. సోషల్ మీడియా వేదికగా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నేత పెడతాల ఎల్లారెడ్డి చేసిన అసభ్యకర పోస్టులు ప్రస్తుతం గ్రామ రాజకీయాల్లో కాక రేపుతున్నాయి. గ్రామ వాట్సాప్ గ్రూపులను వ్యక్తిగత రాజకీయ యుద్ధ వేదికలుగా మార్చి, తనను విమర్శించిన వారిపై బూతులతో విరుచుకుపడటం తీవ్ర దుమారం రేపుతోంది.గ్రామస్థుల ఆరోపణల ప్రకారం.. ముస్త్యాల బీఆర్ఎస్ వాట్సాప్ గ్రూపులో కాంగ్రెస్ అనుచరులు, సాధారణ ప్రజలు చేసిన పోస్టులకు సమాధానంగా మాజీ సర్పంచ్ అసభ్య పదజాలంతో రెచ్చిపోయినట్లు తెలుస్తోంది. మహిళలు, యువత, పెద్దలు ఉన్న గ్రూపులోనే బూతుల వర్షం కురిపించడం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంకా షాకింగ్ విషయం ఏంటంటే..."ఆ పోస్టులు నేనే పెట్టాను" అంటూ ఎల్లారెడ్డి బహిరంగంగానే అంగీకరించినట్లు సమాచారం. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురించి మాట్లాడితే "ఇలాగే సమాధానం ఇస్తా" అంటూ హెచ్చరికలు చేయడం వివాదాన్ని మరింత ముదిర్చింది.గ్రామంలో వినిపిస్తున్న మండిపాటు ప్రశ్నలు ప్రజల చేత ఓట్లు వేసుకొని గెలిచిన నాయకుడు ఇదేనా మాట్లాడే తీరు?మాజీ సర్పంచ్ స్థాయిలో ఉన్న వ్యక్తి బూతులతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు కాదా? గ్రామ వాట్సాప్ గ్రూపులు ప్రజల కోసంనా.. లేక వ్యక్తిగత దూషణల కోసంనా? విమర్శలు భరించలేక బూతులతో బెదిరించడం నాయకత్వమా? పదేళ్లు పదవిలో ఉండి



ప్రజలకు ఇచ్చిన సందేశం ఇదేనా?ప్రజలను అవమానించేలా పోస్టులు చేసిన వారిపై చర్యలు ఉంటాయా.. లేదా?"హుందాతనం మరిచిన మాజీ సర్పంచ్" అంటూ విమర్శలు "గ్రామ సమస్యలపై స్పందించాల్సిన నాయకుడు... ఇప్పుడు సోషల్ మీడియాలో బూతుల నాయకుడిగా మారిపోయాడు" అంటూ పలువురు గ్రామస్థులు మండిపడుతున్నారు. రాజకీయ విభేదాలు ఉండొచ్చు గానీ గ్రామ ప్రజల్ని అవమానించడం తగదని అంటున్నారు.

# బక్రీద్ సందర్భంగా చెక్‌పోస్టులు కట్టుదిట్టం వెటర్నరీ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష

మేకార్తి దినపత్రిక మే 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ , జంతు సంరక్షణ మరియు వెటర్నరీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంతువుల రవాణా, అనిమల్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు, అలాగే ఆవులు మరియు ఎద్దులను గుర్తించే విధానాలపై ప్రత్యేకంగా చర్చించారు.పండుగ సమయంలో చట్ట విరుద్ధ రవాణా మరియు అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అన్ని చెక్‌పోస్టులను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే పశువుల రవాణా సమయంలో సంబంధిత పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతి సామరస్యాలను కాపాడుతూ పోలీసులకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి...రాపెల్లి శ్రీధర్...

వేములవాడ, మే 8,మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



వేములవాడ లోని స్థానిక భీమేశ్వర గార్డెన్లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ మొదటిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ మీటింగ్కు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛందంగా తరలి రావలని పిలుపునిచ్చారు అలాగే 12 వ తారీకు కరీంనగర్లో జరిగే హిందూ ఏక్తా యాత్రకు కూడా తరలిరావాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య రేగుల మల్లికార్జున్ కౌన్సిలర్ మైల శ్రీనివాస్ మహంకాళి శీను వివేక్ రెడ్డి నామాల శేఖర్ మల్లేశం యాదవ్ బోనాల శివ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

మేకార్తి దినపత్రిక, మే 08 చందుర్తి మండల రిపోర్టర్.



తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భీమరాజు కనకరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరోన్నో పదవులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



మేకార్తి దినపత్రిక మే 8 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ 59 వ జన్మదిన వేడుకలుఘనంగానిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మల్యాల రాజవీర్ మరియు పార్టీసీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ ఈ సందర్భంగా నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ముఖ్యపాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్ గారి ఉద్యమ సందర్భాలనుగుర్తుచేసుకున్నారు అదేవిధంగా పొన్నం ప్రభాకర్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలనికోరారుఇకార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునాధన్యవాదాలుతెలిపారు,ఇ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు,

# ప్రతి భవన నిర్మాణ కార్మికుడు 'లేబర్ కార్డు'ను తప్పనిసరిగా కలిగి ఉండాలి::జిల్లా లేబర్ ఆఫీసర్ నజీర్

వేములవాడ ఆర్ సి,మే 08,మేకార్తి దినపత్రిక ప్రతినిధి :




వేములవాడలోని లేబర్ అడ్డా వద్ద కార్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని,కార్మికులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లేబర్ ఆఫీసర్ నజీర్ పాల్గొని, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ప్రభుత్వ గుర్తింపు కార్డు అయిన 'లేబర్ కార్డు'ను తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అందే బీమా, ఆర్థిక సహాయం వంటి ప్రభుత్వ ఫలాలను పొందేందుకు ఈ కార్డు ఎంతో కీలకమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ.... కార్మికుల హక్కుల రక్షణకు సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రం, అంజి మరియు తోటి కార్మికులు పాల్గొని, తమ ఐక్యతను చాటారు.

# పుస్తె మట్టెలు వితరణ

మేకార్తి దినపత్రిక మే 8 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన కోన రాజమణి లక్ష్మీనారాయణ ల కూతురు కోన రవళి వివాహం ఉన్నందున,వీరిది నిరుపేద కుటుంబం కావడంతో కోలమద్ది సర్పంచ్ ఏనుగు కేశవరావు ఔదార్యం చాటుకున్నారు. సుమారు రూపాయలు 40 వేలు విలువగల పుస్తె మట్టేలను నర్మాల గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన ఆంజనేయులు చొరవతో శుక్రవారం ఆ కుటుంబానికి అందజేశారు.

# సర్కారు బడిలో చదువుకో -నీ సత్తా ఏంటో చూసుకో

మేకార్తి దినపత్రిక మే 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రశీలో బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందశీ ఆధ్వర్యంలో, ముశీదస్తు ప్రణాళికలో భాగంగా ముందస్తు బడిబాట కార్యక్రమం దిగ్విజయంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మండుటెండల్ని సైతం ఉపాధ్యాయులు లెక్క చేయకుండా గల్లీ గల్లీ లో ఉన్న ప్రతీ ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదశీద్రులతో మాట్లాడుతూ, ఎలాంటి సమాలోచనలు చేయకుండా వారి వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే ఉచిత పోషకహారంతో పాటు యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిజిటల్ విద్యాబోధనతో పాటు ఉపకార వేతనాలు, రవాణా భత్యము



పొందటమే కాకుండా ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి ఉన్నత విద్యలోను -- ఉచిత విద్య పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని తెలియ చేశారు. "ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు " అనే నానుడిని గుర్తుంచుకొని సకల సౌకర్యాలు, సకల హంగులు ఉన్న సర్కారు పాఠశాలలో చదివిన విద్యార్థులే అసలు సిసలైన సరస్వతీ కుసుమాలనీ ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలే ప్రభావవంతంగా నిరూపించాయి. కాబట్టి ఇక నుండైనా తల్లిదశీద్రులు హై క్వాలిఫై యి డ్ ఉపాధ్యాయుల సేవల్ని వినియోగించుకోక పోయినట్లయితే సర్కారు పాఠశాలలు సైతం నిర్వీర్యమై ప్రైవేట్ పాఠశాలలకు ప్రాణం పోసిన ఘనత ఈ నవ సమాజానికే దక్కు తుందని, ప్రైవేటీకరణకు పదనిసలు వంత పాడిన వంతు తల్లితంద్రులదే అవుతుందని తెలిపారు . ఇక నుండైన సర్కారు వసతులు - సవివరంగా సద్వినియోగం చేసుకోవడానికి ప్రతీ ఒక యువ కిషోరాలు ఆత్మావలోకనం చేసుకోవాలని, ఉపాధ్యాయులు తెలియచేసారు. ఈ బడిబాట కార్యక్రమం లో ఉపాధ్యాయులు నాగమణి, రాధిక, కనకా రెడ్డి, గోవిందరాజు, కనకయ్య, ఎల్లమ్మ, పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణ ప్రజలు స్వీయ గణన ప్రక్రియలో తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలి.

**- మున్సిపల్ కమిషనర్ నాగేందర్.**

మేకార్తి దినపత్రిక మే 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కేంద్ర జాబితాలోని అంశమైన భారత దేశ జనాభా గణన--2027లో భాగంగా, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జనాభా గణన--2027 రెండు దశలలో నిర్వహించబడుతుంది. ఇందులో మొదటి దశ అయిన ఇళ్ల జాబితా మరియు ఇండ్ల గణన (�్శీబంవ ాఱర్‌ఱఅస్త్ర �డ ్శీబంఱఅస్త్ర జవఅంబం) తెలంగాణ రాష్ట్రంలో మే 11 నుండి జూన్ 9, 2026 వరకు నిర్వహించబడుతుంది.భారత దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా గణన నిర్వహించబడుతుంది. 2011 సంవత్సరంలో చివరిసారిగా జనగణన నిర్వహించబడగా, 2021 సంవత్సరంలో నిర్వహించాల్సిన జనగణన కరోనా (జూ౧×ఱ-19) కారణంగా జరగలేకపోయింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనాభా గణన--2027 నిర్వహించబడుతోంది.స్వాతంత్ర్యం అనంతరం నిర్వహించబడుతున్న ఇది ఎనిమిదవ జనగణన కాగా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత జరుగుతున్న తొలి జనగణన ఇదే. అదేవిధంగా, పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతున్న తొలి జనగణన కూడా ఇదే కావడం విశేషం.జనగణనలో సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుంది. ఈ సమాచారాన్ని సమాచార హక్కు చట్టం--2005 (ౠ× ాజ్) ద్వారా పొందుటకు అవకాశం లేదు. అలాగే కోర్టులో సాక్ష్యంగా సమర్పించుటకు కూడా అనుమతి ఉండదు.జనగణన--2027 నిర్వహణలో భాగంగా చేర్యాల పట్టణంలోని 12 వార్డులను 36 ్శీబంవ ాఱర్‌ఱఅస్త్ర దీశ్రీశీ౧ఎం (ూదీం)గా విభజించడం జరిగింది. ఈ 36 ూదీల కోసం 35 మంది ఎన్యూమరేటర్లు మరియు 6 మంది సూపర్వైజర్లను ప్రిన్సిపల్ ఛార్జ్ ఆఫీసర్ �డ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. ప్రతి 6 ూదీలకు ఒక సూపర్వైజర్ పర్యవేక్షణ చేస్తారు.ఈ జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతున్నందున, ప్రతి ఎన్యూమరేటర్ తమ మొబైల్ ఫోన్‌లోని ూాా వీశీఎఱశ్రీవ ాజూజూ ద్వారా తమకు కేటాయించిన ూదీ పరిధిలోని ప్రతి ఇంటి




వివరాలను 33 ప్రశ్నల ఆధారంగా నమోదు చేస్తారు.ఈ 33 ప్రశ్నలలో ఎక్కడా కూడా పాన్ కార్డ్‌లి ఆధార్ కార్డ్ బ్యాంక్ వివరాలు పట్టా పాస్‌బుక్ వివరాలు ్యూ వంటి వ్యక్తిగత / ఆర్థిక సమాచారం అడగబడదు.అదేవిధంగా, చేర్యాల పట్టణ ప్రజలు తేదీ 10-05-2026 వరకు ావశ్రీట జుఅబఎవతీఖఅశీఅ / స్వీయ గణన ప్రక్రియలో భాగంగా తమ కుటుంబ వివరాలను స్వయంగా ఒవ.ఛవఅంబం.ఃశీజ.ఱఅ పోర్టల్? లో నమోదు చేసుకోగలరు.కావున చేర్యాల పట్టణ ప్రజలు తమ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించడంతో పాటు, స్వీయ గణన ప్రక్రియలో కూడా పాల్గొని దేశ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించవలసిందిగా కోరడమైనది.

# కన్నుల పండుగగా ముత్యాల పోచమ్మ దేవి కళ్యాణం

**- లింగన్నపేట మాల సంఘం ఆధ్వర్యంలో**
**- హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..**

మేకార్తి దినపత్రిక మే 8 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా రెండు రోజులపాటు మహోత్సవ కార్యక్రమాలు నేత్రపర్వంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజున అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి రెండవ రోజు అమ్మవారి కల్యాణానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. విచ్చేయగా సంఘ సభ్యులు కేటీఆర్ కు ఘనసాగ ఘనసాగతం పలికి శాలువాలతో సత్కరించారు. వారితోపాటు



నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య. గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య. వివిధ గ్రామాలకు ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి కళ్యాణాన్ని వేద పండితులు సుదర్శన్ శర్మ. నేత్రపర్వంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కోడి బియ్యం కట్న కానుకలు సమర్పించి అమ్మవారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంఘ



సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని పోచమ్మ తల్లి దయవల్ల పాడి పంటలు పిల్ల పాపలతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండేలా చూడాలి తల్లిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ మాల సంఘ సభ్యులు దుబాసి రాజు. చింతల కిష్టయ్య. ఆంజనేయులు. నాయకులు మాల సంఘ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో గుడ్లు పాలు పప్పు బాలామృతం అందజేత.

మేకార్తి దినపత్రిక మే 08 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల 12వ వార్డు అంగన్వాడి సెంటర్లో మే నెల మాసాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ షరీఫా బేగం ఖాజా గర్భిణీ బాలింతలకు పాలు గుడ్లు పప్పు బాలామృతం తదితర వస్తువులు అందజేయడం జరిగినది. పిల్లల ఎదుగుదలలో అంగన్వాడి సెంటర్ లో ఎంతో దోహదపడుతాయి అని అన్నారు .మే నెల మాసంలో ఎండలు విపరీతంగా ఉన్నందున పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖాజా అంగన్వాడి టీచర్ ఆయా మహిళలు తదితరులు పాల్గొన్నారు



# తమిళనాడు గవర్నర్ వ్యవహారం హాస్యాస్పదం

**– జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం: తమిళనాడు గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని హాస్యాస్పదంగా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన తమిళనాడు రాష్ట్ర ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి ప్రజలు సృష్టమైన తీర్పు ఇచ్చారని,ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు!!?.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి గవర్నర్ వ్యవస్థను పూర్తిగా రాజకీయ మయం చేశారని



విమర్శించారు.2017-2018 లో గోవా,మణిపూర్, మేఘాలయ,కర్ణాటకలలో జరిగిన పరిణామాలను గుర్తుచేశారు.అప్పట్లో ముందు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇచ్చి,తర్వాత అసెంబ్లీలో ఫ్లోర్ టెస్ట్ నిర్వహించారని అదేవిధంగా ఇప్పుడు తమిళనాడులో కూడా విజయ్ కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.టీవీకే పార్టీకి దాదాపు మెజారిటీ వచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వడంలో గవర్నర్ ఎందుకు వెనకడుగు వేస్తున్నారని గవర్నర్ ఈ విధంగా వ్యవహరించడంలో బీజేపీ పాత్ర లేదా అని ప్రశ్నించారు.రాజ్యాంగ హక్కులు రాజకీయ నాయకులకు మాత్రమే కాదని,ప్రజలకు కూడా తెలుసన్నారు.ఇప్పటికైనా గవర్నర్ విజయ్ కి ప్రభుత్వం ఏర్పాటు చేసే మొదటి అవకాశం ఇవ్వాలని,108 మంది ఎమ్మెల్యేలతో టీవీకే అతిపెద్ద పార్టీగా నిలిచిందని,విజయ్ మాత్రమే ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు వచ్చారని,మరే ఇతర పార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ను కోరనప్పుడు గవర్నర్ ఎందుకు ఆలస్యం చేస్తున్నారని,గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్ వ్యవస్థను వాడుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,ధనుంజయ్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# గుర్తుతెలియని శవం లభ్యం

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి గురువారం నాడు ఉదయం అందజ 08.00 సమయం లో సంగారెడ్డి పట్టణం రాజంపేటలో గల ఫిల్టర్ ఎదురుగా, ఎఫ్ ఆర్ ఎస్ ప్రక్కనగల రాజంపేట కుంటలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వ!! అందాజ 50 నుండి 55 సంవత్సరాలు కలిగి ఉండి, చెరువు నిటిలో బోర్ల పడి చనిపోయి ఉన్నాడని, రాజంపేట కు చెందిన షేక్ ఇమ్రాన్ ద్వార సమాచారం తెలువగా, పోలీస్ వారు వెంటనే అక్కడికి చేరుకొని, అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తిని ఫైర్ రెస్క్యు టీం ని పిలిపించి అట్టి మగ వ్యక్తి ని చెరువులో నుండి తీయిశీచినారు. అట్టి మగ వ్యక్తి వ!! 50-55 సం!!రాలు కలిగి ఉండి, తల వెంట్రుకలు ఉ గడ్డం తెలుపు రంగులో కలవని, ఒంటి పైన తెలుపు రంగు ఫుల్ బనియన్, మరియు తెలుపు రంగు ధోతి కలదు. చెరువు/కుంట ఒడ్డున అట్టి వ్యక్తి యొక్క టవల్ లో కొన్ని మామిడి కాయలు కలవు. అట్టి గుర్తు తెలియని వ్యక్తి గురించి ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిసిన యెడల సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వవలసినదిగా సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ రాము నాయుడు తెలిపారు

# మణుగూరు సింగరేణి పాఠశాలలో ఒప్పంద ప్రాతిపదికన బోధన ,బోధనేతర ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిన యాజమాన్యం

**– అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు మణుగూరు సింగరేణి యాజమాన్యం వారు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు.**

మేకార్తి దినపత్రిక

ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నిలుస్తూ ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ దిశ నిర్దేశం ద్వారా పాఠశాల కరస్పాండెంట్ రమేష్(ఏ . జి యం) నిర్దిష్టమైన ప్రణాళికలు, పాఠశాల హెడ్ మాస్టర్ కల్యాణి గారి నిరంతర పర్యవేక్షణతో అత్యంత క్రమశిక్షణ కనబరుస్తూ ప్రతి ఏటా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్న మణుగూరు సింగరేణి పాఠశాల లో 2026బి27 విద్యా సంవత్సరానికి గాను బోధన, బోధనేతర ఖాళీలను స్థానిక యాజమాన్యం గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆసక్తి, అర్హత కలిగిన కార్మిక పిల్లలతో పాటు నిరుద్యోగ యువతి, యువకులు యాజమాన్యం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఏరియా బి ఆర్ యస్ పార్టీ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ ఉపాధ్యక్షులు నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు.. తెలుగు పండిట్ (పురుషులు)01 పోస్ట్ , హిందీ సబ్జెక్ట్ 01 పోస్ట్ (పురుషులు) ఆంగ్లం సబ్జెక్ట్ 02 పోస్ట్ లు (పురుషులు), గణితం పోస్ట్ లు 02(పురుషులు) జీవ శాస్త్రం 02 పోస్ట్ లు (పురుషులు) సాంఘిక శాస్రం 02 పోస్ట్ లు (పురుషులు) మరియు వ్యాయామ ఉపాధ్యాయులు(మహిళ)01 పోస్ట్,04 వ తరగతి ఉద్యోగులు (03 ఖాళీలు) స్కావెంజర్ (02 ఖాళీలు) గుర్తించడం జరిగిందని బోధన అధ్యాపకులకు ప్రతి నెల 22,750 గౌరవ వేతనం ఇవ్వనున్నారు.. బోధన అధ్యాపకులుగా దరఖాస్తు చేసుకునే వారికి విద్య అర్హతలలో 50 శాతం పైగా మార్కులు ఉండాలని యస్.సి,, యస్ టి, బి సి, ఈ డబ్ల్యూ యస్ వర్గాలకు చెందిన వారికి 45 శాతం విద్య అర్హత మార్కులు ఉండాలి..బి ఈ. డి పాటు టి.యస్ టెట్, ఈ టెట్ తప్పనిసరిగా పాస్ అయి ఉండవలెను.. 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలి.యస్, సి, యస్ టి, బి సి, ఈ డబ్ల్యూ.యస్ వారికి వయసులో 5 సంవత్సరాల సడలింపు ఉంటుంది అనుభవం, మరింత విద్యా అర్హత ఉన్న వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు.. బోధనేతర సిబ్బంది ఐన 04 వ తరగతి ఉద్యోగులకు ప్రతి నెల గౌరవ వేతనం 15,600 ఖరారు చేయగా స్కావెంజర్ లకు ప్రతి నెల గౌరవ వేతనం 16,390 లభించనుంది.. ఆసక్తి గల నిరుద్యోగ యువతి యువకులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 14.05.2026 మధ్యాహ్నం



12.30..వరకు ఉండగా ఆసక్తి గల వారు దరఖాస్తులను పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు నుంచి 7 వ తేదీ నుంచే పొందే విధంగా ఏర్పాటు చేశారు.. దరఖాస్తు చేసుకున్న వారందరికీ 04.06.2026 న పాఠశాలలో డెమో క్లాస్ తో పాటు ఇంటర్వ్యూలు కూడా నిర్వహించనున్నారు... ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు మణుగూరు సింగరేణి యాజమాన్యం అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన తెలియచేశారు..మరిన్ని వివరాలకు పీవీ కాలనీ ఏరియా సింగరేణి పాఠశాలలో ఉదయం 08 గంటల నుంచి మధ్యాహ్నం12.30 నిమిషాల వరకు సంప్రదించవచ్చని పైరవీలకు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా పారదర్శకంగా పోస్ట్ లు భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్ లో పేర్కొన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు

# ఆధార్ కార్డుపై కేంద్రం కీలక అప్‌డేట్.

మేకార్తి దినపత్రిక



ఉచిత బస్ పథకంలో సస్పెన్స్! ఆధార్ కార్డు వినియోగదారులకు క్లారిటీ ఇచ్చింది. ఆధార్ లెటర్, ఈ-ఆధార్, కార్డు, ఎం-ఆధార్ యాప్.. ఏ రూపంలో ఉన్నా అవన్నీ సమానంగానే చెల్లుబాటు అవుతాయని తెలిపింది. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు సహా అన్ని సంస్థలు వీటిని గుర్తింపు పత్రాలుగా అంగీకరించాలని స్పష్టం చేసింది. అయితే తెలుగు రాష్ట్రాల్లో మహిళలకు అమలవుతున్న ఉచిత బస్ పథకాలలో మాత్రం ఫిజికల్ ఆధార్ కార్డు తప్పనిసరిగా అడుగుతున్నారని మహిళలు చెబుతున్నారు. ఫోన్‌లో చూపించినా అనుమతించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ అంశంపై ప్రభుత్వాలు స్పందించాల్సి ఉంది.

# నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**– బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక



గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో జి ఎస్ ఆర్ గార్డెన్లో మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు పరేడ్ గ్రౌండ్ హైదరాబాదులో జరిగేటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి మండలం నుండి భారతీయ జనతా పార్టీ శ్రేణులు,మహిళలు, యువత అత్యధికంగా తరలి వెళ్లాలని సూచించడం జరిగింది. మరియు ఈ కార్యవర్గ సమావేశంలో మొక్కజొన్న,వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆందోళన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగింది,మరియు శ్రీ రాముని పట్ల మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలకు వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రావణ్ కుమార్ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి రవ్వ శివప్రసాద్ భయ్యా రాజు బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక విద్యుత్ శాఖ ఏ ఈ ఉపేందర్‌పై మాజీ జడ్పిటిసి పాల్వంచ. దుర్గ ఫిర్యాదు

మేకార్తి దినపత్రిక

సారపాక విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఉపేందర్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ మణుగూరు మండల మాజీ జడ్పిటిసి పాల్వంచ .దుర్గ డివిజనల్ ఇంజనీర్ భద్రాచలం డివిజన్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనేతరులకు కమర్షియల్ వినియోగాల కోసం నిబంధనలకు విరుద్ధంగా కేటగిరీ-1 మీటర్లు మంజూరు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అలాగే అసలు ఇళ్లు లేని ప్రాంతాల్లో కూడా అక్రమంగా మీటర్లు మంజూరు చేయడం, ప్రభుత్వ మరియు అటవీ



భూములపై నిర్మించిన అక్రమ కట్టడాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. కమర్షియల్ కేటగిరీ-2 మీటర్ల మంజూరుకు తహసీల్దార్ కార్యాలయం నుంచి చీూూూ అనుమతి తప్పనిసరి అయినప్పటికీ, సంబంధిత అనుమతులు లేకుండానే మీటర్లు కేటాయిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. సొంత ఖర్చులతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసుకున్న ఇంటి యజమానుల అనుమతి లేకుండా అదే లైన్ నుంచి ఇతరులకు కనెక్షన్లు ఇస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.గతంలో సారపాకలో జరిగిన విద్యుత్ కాంట్రాక్టు పనుల్లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అధికారులు ప్రాథమిక విచారణలో ఉపేందర్ పాత్ర ఉన్నట్లు తేలిందని, అయినప్పటికీ ఉన్నతాధికారులను ప్రభావితం చేస్తూ తనపై చర్యలు తీసుకోకుండా చూస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే విధంగా జరుగుతున్న ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, సంబంధిత అధికారిపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి పాల్వంచ. దుర్గ డిమాండ్ చేశారు.

# సారీ ఫంక్షన్ వేడుకలకి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పాత్రికేయులు కూస సుదర్శన్



హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామ వాస్తవ్యులు మార్తా రాజేష్ రేవతి,ల పుత్రిక లిథిక సారీ ఫంక్షన్ (ఒడినింపుట) అలంకరణ వేడుకలు బుధవారం ఘనంగా జరుగగా పాత్రికేయులు కూస సుదర్శన్ సరిత దంపతులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి కూస సాయిబాబు వేదవతి,కుమారస్వామి రజిత, బంధుమిత్రులు చిన్నారికి పట్టు వస్త్రాలు సమర్పించి,లితిక ను నిండు మనసుతో ఆశీర్వదించి ఘనంగా ఆనందింపజేయడం జరిగింది.

# వివాహ మహోత్సవానికి హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మేకార్తి దినపత్రిక




ఆందోల్ నియోజకవర్గం వట్‌పల్లి మండలం, మర్వెల్లి గ్రామానికి చెందిన మల్లుగల్ల శివలీల -- సంగయ్య గార్ల కుమారుడి వివాహ వేడుకకు హాజరైన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి , వధూవరులకు ఆయురారోగ్యాలతో ఆనందకరమైన దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక,విద్యుత్ శాఖ

మేకార్తి దినపత్రిక



ముల్కలపల్లి మండల రైతు వేదికలో ఈ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, విద్యుత్ శాఖ చే అమలుపరుస్తున్న పలు పథకాలు, అనగా గృహజ్యోతి, ప్రజా బాట, విద్యుత్ వినియోగదారులకు మరియు రైతులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు, విద్యుత్ ప్రమాదాలపై రైతులకు మరియు విద్యుత్ వినియోగదారులకు అవగాహన మరియు వీటిపై విద్యుత్ శాఖ తీసుకున్నటువంటి భద్రతా చర్యలు మొదలగునవి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముల్కలపల్లి మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మండలంలోని, సర్పంచులు, అధికారులు, విద్యుత్ సిబ్బంది మరియు మండల విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు పాల్గొన్నారు

# పూసం రామయ్య కు ఘన నివాళి అర్పించిన మడే పూర్ణిమ

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

మేకార్తి దినపత్రిక

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో పూసం రామయ్య వ్యాయామ ఉపాధ్యాయుడి దశదినకర్మ గురువారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ హాజరై వారికి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా పూసశీ రామయ్య సేవలను గుర్తు చేసుకుంటూ వారు నిరుపేద ఆదివాసి కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని వ్యాయామ ఉపాధ్యాయునిగా నియమించబడి వారి సర్వీస్ అంతా కూడా ఆదివాసి యువతి



యువకులను విద్య పట్ల మరియు క్రీడల పట్ల రాణింపజేస్తూ జిల్లా రాష్ట్ర జాతీయస్థాయి క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొని అనేక పథకాలను తీసుకొచ్చారని అదేవిధంగా స్పోర్ట్స్ కోటాలో వివిధ ప్రభుత్వ కొలవులలో ఉన్నారని ఈ విధంగా పూసం రామయ్య తన వృత్తిపట్ల అంకితభవంతో పనిచేశారని కానీ వారు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారు చూపించిన సేవా మార్గంలో తమ విద్యార్థులు కూడా ముందుండాలని వృత్తిపట్ల మరియు సామాజిక బాధ్యత పట్ల యువత కృషి చేయాలని ఈ సందర్భంగా హాజరైన యువతి యువకులు ఆదివాసి ప్రజలందరికీ గుర్తు చేసినారు అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి తామంతా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ధైర్యాన్ని కలగజేశారు ఈ కార్యక్రమంలో మడే బిక్షపతి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివాసి నాయకులు చింతా కృష్ణమూర్తి కూడా హాజరైనారు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు కూడా నివాళులు అర్పించారు.

# ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు వద్దు... డీజీపీకి సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

మేకార్తి దినపత్రిక

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు శాఖకు కీలక సూచనలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. కాన్వాయ్‌ల కోసం గంటల తరబడి వాహనాలను నిలిపివేయడం, ప్రజలను రోడ్లపై ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు పరిసరాల్లో ఏర్పడిన ట్రాఫిక్ జామ్‌పై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాన్వాయ్ వెళ్లే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సీఎం సూచించారు. ప్రజల పనులకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ ఉండాలని పేర్కొన్నారు. సీఎం ఆదేశాల అనంతరం రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, కాన్వాయ్ నిర్వహణ, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా మార్చేందుకు త్వరలో ప్రత్యేక "ట్రాఫిక్ బ్యూరో" ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా సింగిల్ లైన్‌లో వాహనాలను అనుమతించే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. రద్దీ ప్రాంతాల్లో ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలని సూచించారు. వర్షాకాలం ముందు నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు చేపట్టాలని, ఎయిర్‌పోర్టు పరిసరాల్లో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని డీజీపీ ఆదేశించారు.




ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని, శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# జాగ్రత్తలు పాటిద్దాం ఎండ తీవ్రత నుండి సురక్షితంగా ఉందాం

**- మాజీ ఎమ్మెల్యే**
**-పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ జడ్పీ ఫోర్ లీడర్ పెద్ది స్వప్న సూచన...**

మేకార్తి దినపత్రిక




నర్సంపేట: పెద్ది సుదర్శనరెడ్డి ఆదేశానుసారం ప్రజలు రానున్న రోజుల్లో ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు గొడుగు తప్పనిసరిగా వాడాలి దూదితో నేయబడిన తెలుపు,లేత రంగు పలుచటి వస్త్రాలను ధరించాలి. బహిరంగ ప్రదేశాలలో నెత్తికి టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ గ్లూకోజు కలిపిన నీరు ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము తీసుకోవాలి. వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించాలి. చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరం అంతా తుడవాలి. బాధితులని ఫ్యాను క్రింద ఉంచాలి సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని,బి ఆర్ ఎస్ నాయకుడు తోట సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.... రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ

**- వాసం వెంకటేశ్వర్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నకార్యక్రమాన్ని సమర్థవంతంగా, వేగవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ . రాజేందర్, ఏడు మంది ఏ ఈ ఆర్ ఓలు, బిఎల్‌వో సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు సీఈఓ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ప్రతి ఓటరును 2002 ఓటరు జాబితాతో



అనుసంధానం చేసే ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటం గమనించా మని , బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి వేగవంతంగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ల సహకారం తీసుకోవాలని, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఓటర్లలో కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మరణించిన, బహుళ నమోదులు ఉన్న, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అలాగే వీవీఐపీ, వీఐపీ ఓటర్ల వివరాలను కూడా గుర్తించాలని సూచించారు. ప్రతి అర్హత గల ఓటరు తమ వివరాలను మ్యాపింగ్ చేయించుకునేలా సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని పేర్కొంటూ, సంబంధిత ఏ ఈ ఆర్ ఓ లు యాక్షన్ ప్లాన్ ప్రకారం రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేషంలో ఈఆర్వో, ఏఈఆర్వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక

నర్మెట్ట లో కేఎస్ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన చేర్యాల మండలం పెద్ద రాజు పేట గ్రామ సర్పంచ్ గార్నెపల్లి పద్మ కుమారుడు రాము వివాహానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్బంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి ఘన స్వాగతం పలికిన ఇనుగాల వెంకట్రాంరెడ్డి

మేకార్తి దినపత్రిక

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ ఆర్ట్స్ ఌ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా-2026 మేళాలో పాల్గొనుటకు జిల్లాకు విచ్చేసిన వ్యవసాయ మరియు సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావుని హనుమకొండ ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com